క్లుప్తంగా

అవార్డుగ్రహీతకు సన్మానం



ఎంఈఓ మదన్‌మోహన్‌ను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కంబదూరు: గణగంత్ర దినోత్సవం రోజు ఉత్తమ అవార్డు సాధించిన మండల విద్యా శాఖాధికారి మదన్‌మోహన్‌ను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు మారెప్ప, ప్రధాన కార్యదర్శి అక్కులన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. నాయకులు నీలి హనుంతరాయుడు, సుధాకర్, గురుమూర్తి, తిప్పేస్వామి, రామ్మోహన్, భువనేంద్ర, ఎర్రిస్వామి, రియాజ్, రామకృష్ణ, వెంకటేశులు, నాగలింగారెడ్డి, శివశంకర్, చంద్ర, రాఘవేంద్ర, సంగప్ప, రమణ పాల్గొన్నారు.

శివాలయం పరిశీలన

శెట్టూరు: మండలంలోని యర్రబోరేపల్లిలో పురాతన శివాలయాన్ని టీటీడీ అధికారులు పరిశీలించారు. మంగళవారం టీటీడీ దేవస్థానం నుంచి వచ్చిన పరిశీలన అధికారి ఢిల్లీరెడ్డి, పండిట్ వేణు, చంద్రన్న గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వారు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ వేశామన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రామలింగరెడ్డి, హనుమతరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ ప్రసాద్‌బాబు

బొమ్మనహాళ్: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని రాయదుర్గం రూరల్‌సీఐ ప్రసాద్‌బాబు హెచ్చరించారు. బొమ్మనహాళ్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో కలసిమెలిసి ఉండాలని, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడటం, శాంతి భద్రతలకు విఘాతం కల్గించడం లాంటివి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించిన సీఐ కర్ణాటక నుండి వచ్చే ప్రతివాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ప్రధానంగా కర్ణాటక మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ దాడులు



బేకరీపై కేసు నమోదు చేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బేకరీలు, కూల్ డ్రింగ్ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతుండడంపై తూనికలు, కొలతలశాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్ మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. బెంగళూరు, న్యూ బెంగళూరు బేకరీల్లో కూల్ డ్రింక్‌లను ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తుండడంతో యజమానులపై కేసు నమోదు చేసి, రూ.9 వేలు అపరాధ రుసుం విధించినట్లు ఇన్‌స్పెక్టర్ శంకర్ తెలిపారు. విక్రయాలకు సంబంధించి తూనికలు, కొలతల శాఖ నిబంధనలు, ఎమ్మార్పీలు లేకపోవడం, తయారీ తేదీలు లేకుండా వినియోగదారులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాడుల్లో ఆయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ ప్రకాష్, టెక్నీషియన్లు పఠాన్ శంషేర్, సురేష్ పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఉదయం 10.30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప తెలిపారు. పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

భారత సేవారత్న పురస్కారం అందజేత



పురస్కారం అందుకుంటున్న ఎంజీ వీరన్న

రాయదుర్గం: గుమ్మఘట్ట మండలం కోనాపురానికి చెందిన రక్తదాత ఎంజీ వీరన్నకు విశాఖపట్నంలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం తాసుబెల్లి ఫౌండేషన్ సంస్థ భారతసేవారత్న పురస్కారం అందజేసింది. తన సేవలు మెచ్చి అవార్డుకు ఎంపిక చేసిన తాసుబెల్లి ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు శంఖర్ నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

మహాత్ముని బాటలో నడుద్దాం



బ్రహ్మసముద్రం: గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



విడపనకల్లు మండలం గడేకల్లులో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



రాయదుర్గంటౌన్: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కళ్యాణదుర్గం: జాతిపిత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో మంగళవారం గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ మహాత్ముని బాటలో నడిచి ఆయన సిద్ధాంతాలను అనుసరించాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. అహింస అనే ఆయుధంతో సువిశాల భారతావనికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మగాంధీ సిద్ధాంతాలు యావత్ ప్రపంచానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయంతి సురేష్‌కుమార్, సుబ్రమణ్యం, గెల్లి వాసు, చిందనూరు సుదర్శన్, వెంకటరమేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని పార్టీ నాయకులు నినదించారు. అనంతరం గాంధీ చౌక్‌లోని మహాత్ముని విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, మండల మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, పరమేశ్వరప్ప, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బాపూజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ , స్టాఫ్ నర్సు భారతి పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్లు గ్రామ సచివాలయంలో మంగళవారం ఎంపీపీ కరణం పుష్పావతి, సచివాలయ సిబ్బంది కలసి వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, నాయకులు గాంధీ, భీంరెడ్డి, హంపయ్య, హేమంత్, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన



కడదరకుంట వద్ద తెగుళ్లు సోకిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ విజయకుమార్

సాక్షి ఎఫెక్ట్..

కూడేరు: 'తెగుళ్ల బారిన వేరుశనగ' అనే శీర్షికనతో సాక్షిలో మంగళవారం వెలువడిన కథనానికి వ్యసాయాధికారులు స్పందించారు. ఏఓ విజయ కుమార్ కడదరకుంట, చోళసముద్రం, కరుట్లపల్లి గ్రామాల్లో పర్యటించి వేరుశనగ పంటను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు పిచికారీ చేయాల్సిన మందుల గురించి రైతులకు వివరించారు. లీటర్ నీటిలోకి 2 ఎంఎల్ ఎక్సోకొనుజోల్‌ను కలిపి పిచికారీ చేస్తే కాండం కుళ్లు తెగులును అరికట్టవచ్చన్నారు. ఆకుముడత తెగులు నివారణకు లీటర్ నీటిలోకి అసిపేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. పచ్చ పురుగు, లద్దె పురుగు నివారణకు ముందుగా లీటర్ నీటిలోకి 2 ఎంఎల్ కలిపి పిచికారి చేసి, రెండు రోజుల తర్వాత నవలూరున్ కీటకనాశి మందును లీటరు నీటిలోకి ఒక ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

ప్రభుత్వ ప్రోత్సాహం మరువలేనిది

రాయదుర్గంటౌన్: క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు నిర్వహించడం మరువలేనిదని క్రికెట్ విజేత జట్టు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఆడుదాం ఆంధ్రా ఫైనల్ పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన డ్రైవర్ కాలనీ సచివాలయం జట్టు క్రీడాకారులు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పతో పాటు కౌన్సిలర్లను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్ పైతోట సంజీవప్ప, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

విడపనకల్లు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం జిల్లా అధికారులు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2022–23కు సంబంధించి వివిధ పనులకు రూ.9,81,26,844 కోట్లు ఖర్చు చేశారు. సామాజిక తనిఖీ బృందం మూడు జట్లుగా 17 పంచాయతీల్లో జరిగిన పనులపై తనిఖీలు చేపట్టారు. తనిఖీలో రూ.6.44 లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం నిర్ధారించింది. అయితే జిల్లా అధికారులు మాత్రం రూ.56 వేలు మాత్రమే పక్కదోవ పట్టినట్లు ఉపాధి సిబ్బందిపై ఫైన్ వేసి సరిపెట్టారు. ఎన్ఆర్ఈజీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్, డ్వామా వాటర్ షెడ్, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించి ఖర్చు చేసిన వాటిపై విచారణ చేపట్టారు. గతంలో చే పట్టిన పలు శాఖలకు సంబంధించి అటవీ,పంచాయితీ రాజ్,సర్వశిక్ష అభియాన్, శాఖకు సంబంధించి అధికారులు ఎటువంటి రికార్డులు సామాజిక తనిఖీ బృందం అధికారులకు చూపించలేదు. కాగా 2021–22లో ఎన్ఆర్ఈజీఎస్‌లో గడేకల్లు, డొనేకల్లు, కడదరబెంచి తదితర గ్రామాల్ల పశువుల నీటి తొట్టెలు, పొలాల్లో నీటి కుంటలు, పూడిక తీత పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకుండానే రూ.3.66 లక్షలు కాజేసిన అప్పటి ఏపీఓ గోవిందురాజుల నాయక్, ఈసీ వెంకటేశులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, సీపీఐ నాయకుడు చెంద్రాయుడు , ఎమ్మార్పీఎస్ నాయకుడు కెంగూరి ఎర్రిస్వామి, సీఐటీయూ నాయకులు రంగారెడ్డి అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వేణుగోపాల్, ఏపీడీ సుధాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణారెడ్డి, అంబుడ్స్‌మెన్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎస్ఆర్‌పీ లోకేష్, ఏపీఓ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదిక నిర్వహిస్తున్న డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి

నేడు బెళుగుప్పలో..

బెళుగుప్ప: మండలంలో 2022–23లో జరిగిన ఉపాధి పనులపై బుధవారం బహిరంగ ప్రజావేదిక నిర్వహిస్తామని ఎంపీడీఓ రామచంద్ర మంగళవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన జిల్లా అధికారుల సమక్షంలో సామాజిక తనిఖీ, ఉపాధి సిబ్బందితో కలసి ప్రజా వేదిక ని ర్వహిస్తామన్నారు. ఇప్పటికే సామాజిక తనిఖీ పూర్తయిందన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

అటవీ భూములపై ఎల్లో మీడియా దుష్ప్రచారం



మాట్లాడుతున్న గిరిజన విభాగం నాయకులు

ఉరవకొండ: వజ్రకరూరు మండలంలో అటవీ భూములను వైఎస్సార్‌సీపీ నేతలు ఆక్రమించుకున్నారంటూ ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందని వైఎస్సార్‌సీపీ గిరిజన విభాగం నేతలు మండిపడ్డారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వజ్రకరూరు మండలం వెంకటాపల్లి పెద్దతండా సర్పంచ్ శివాజీనాయక్, ఉపసర్పంచ్ వెంకటేష్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సామానాయక్, యువజన విభాగం కార్యదర్శి తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి రామదాస్‌నాయక్, భీకానాయక్, ధననాయక్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లో మీడియా, ఎమ్మెల్యే కేశవ్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 590 మంది గిరిజనులకు సాగుహక్కు పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ తరువాత మహానేత అడుగుజాడల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 243 మంది అర్హులైన గిరిజనులకు సాగుహక్కు పట్టాలు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. మరో 10 రోజుల్లో సాగుహక్కు పట్టాలు పంపిణీకి ఏర్పాట్లు చేస్తుండగా.. దీనిని అడ్డుకునేందుకు వేల ఎకరాలు ఆక్రమణ చేస్తున్నారంటూ ఎల్లో మీడియా, ఎమ్మెల్యే కేశవ్, టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం మహానేత వైఎస్ తరువాత ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులకు సాగుహక్కు పట్టాలు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఎల్లో మీడియా తప్పుడు వార్తలు రాస్తోందన్నారు. ఎక్కడైనా భూములు ఆక్రమణకు గురయింటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గిరిజనులకు సాగుహక్కు పట్టాలు అందించి తీరుతామన్నారు.

కమిషనర్ బాధ్యతల స్వీకరణ



మున్సిపల్ కమిషనర్ షేక్‌మాలిక్‌ను సత్కరిస్తున్న చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిల్ సభ్యులు

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా మొహమ్మద్ షేక్‌మాలిక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు కార్పొరేషన్‌లో సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేస్తున్న దివాకర్‌రెడ్డిని చిత్తూరు జిల్లా నగిరి కమిషనర్‌గా బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను విభాగాల వారిగా అధికారులు, సచివాలయ సిబ్బంది కలుసుకుని అభినందనలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు అందజేశారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప, కౌన్సిల్ సభ్యులు కమిషనర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలీబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు శ్రీరామిరెడ్డి, గోల్డ్ ఇస్మాయిల్, రామాంజనేయులు, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'కు అనూహ్య స్పందన



కూడేరు మండలం జల్లిపల్లిలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ



కణేకల్లు మండలం బ్రహ్మసముద్రంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

కూడేరు: మండలంలోని జల్లిపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉదిరిపికొండ, జల్లిపల్లి, శివరాంపేట, ఉదిరిపికొండ తండా గ్రామాల ప్రజలు వైద్యశిబిరానికి పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు లక్ష్మీనారాయణ, సౌమ్య రెడ్డి, సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, జేసీఏ మండల కన్వీనర్ దేవేంద్ర, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా సహాయ కార్య దర్శి మంజునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని బ్రహ్మసముద్రంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు చంద్రశేఖర్‌నాయక్, చంద్రమనోహర్, పావని, ఉమదేవి 447 మందికి ఓపీ సేవలందించారు. కార్యక్రమంలో సర్పంచు కురుబ వన్నప్ప, మాజీ సర్పంచు లోకేష్‌గౌడ్, నాయకులు మల్లికార్జున, కురుబ హనుమంతరెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

కణేకల్లు: గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ హెచ్.సంధ్య అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి అధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్‌వలీ, వైస్ ఎంపీపీ లీలావతి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, పీఆర్ జేఈ జగదీష్, ఎంఈఓలు భవానీ శంకర్, లక్ష్మన్న, ఏఓ శ్రవణ్‌కుమార్, ఏపీఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం: మండలంలోని కెంచాపల్లి నుంచి వేదావతి హగరికి వెళ్లే దారిలో కారులో తరలిస్తున్న 10 కేసులు (960) 90 ఎమ్ఎల్ కర్ణాటక టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నామని మంగళవారం రాయదుర్గం సెబ్ సీఐ మురళీమోహన్‌నాయక్ తెలిపారు. రాయదుర్గం పట్టణానికి చెందిన సుధాకర్, గుమ్మఘట్ట మండలం నేత్రపల్లికి చెందిన కే పురందర దాసును అరెస్టు చేశామన్నారు. కారును సీజ్ చేయడంతో పాటు నిందితులను కోర్టులో హాజరు పరిచామన్నారు. సెబ్ స్పెషల్ బ్రాంచ్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ శ్రీధర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టు పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం: మండలంలోని గరుడాపురం గ్రామ సమీపంలో మంగళవారం చింత చెట్టు పైనుంచి పడి ఆంజనేయులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఐదుకల్లు రోడ్డులో నివాసముంటున్న ఆంజనేయులు గరుడాపురం వద్ద చింతకాయలు దులుపుతుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కిందపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలవడంతో బంధువులు హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక సేవలో 'యూనియన్ బ్యాంకు'

ఉరవకొండ: సామాజిక సేవలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుంటుందని ఆ బ్యాంకు రీజనల్ హెడ్ జితేంద్రకుమార్ మిశ్రా తెలిపారు. మంగళవారం స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో అనంతపురం సామాజిక సేవా ఫౌండేషన్ సహకారంతో విద్యార్థినుల కోసం శౌచాలయం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ సునీత, ఆ శాఖ విస్తరణ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బ్యాంకింగ్‌పై అవగాహన

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధులు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఓ నాగరత్న అధ్యక్షతన ఎంఈఓ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యరాజ్, సీఎఫ్ఎల్ హరినాథ్‌రెడ్డి హాజరై ఆన్‌లైన్ ద్వారా బ్యాంక్ లావాదేవీల నిర్వహణపై అవగాహన కల్పించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని కల్యంలో వారం రోజులుగా నెలకొన్న తాగు నీటి సమస్యకు ఏపీఐఐసీ చైర్మెన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి చొరవతో పరిష్కార మార్గం చూపామని సర్పంచ్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కల్యం సురేష్ మంగళవారం తెలిపారు. ప్రజా ఇబ్బందులను మెట్టు దృష్టికి తీసుకెళ్లి కొత్త బోరు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. బోరులో పుష్కలంగా నీరు పడడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మెట్టుతో పాటు సర్పంచ్, ఎంపీటీసీకి కృతజ్ఞతలు తెలిపారన్నారు.

ఫ్యాన్‌కు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించండి

బొమ్మనహాళ్: ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం మండలంలోని ఉంతకల్లు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ నాయకుల దుష్ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంసీహెచ్ రాజకుమార్, పయ్యావుల సత్యన్న, మెట్టు హనుమంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ముక్కన్న, రమేష్, సూర్యప్రతాప్‌రెడ్డి, దాన్‌రెడ్డి, పెద్దిరెడ్డి, డాక్టర్ బసప్ప, కాశీం తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

బోధనోపకరణాల పంపిణీ

కూడేరు: సికింద్రాబాద్‌కు చెందిన జాతీయ మానసిక దివ్యాంగుల సంస్థ మంగళవారం కూడేరులోని ఆర్డీటీ సెంటర్‌లో ఉన్న మానసిక దివ్యాంగ పిల్లలకు సుమారు రూ.50 వేలు విలువ చేసే బోధనోపకరణాలను అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధి అంజిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ యుగంధర్ నాయుడు, కణేకల్ గురుకుల పాఠశాల హెచ్‌ఎం ఎర్రిస్వామి, కూడేరు, కణేకల్లు ఆర్డీటీ సెంటర్ల మేనేజర్లు షణ్ముఖరావు, సిస్టర్ మయూరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

1 నుంచి చౌడేశ్వరీదేవి ఉత్సవాలు



రాయదుర్గంటౌన్: పట్టణంలోని నేసేపేట చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త గట్టు శ్రీరాములు, అధ్యక్షుడు కృష్ణమూర్తి మంగళవారం తెలిపారు. గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అమ్మ వారికి వడిబియ్యం సమర్పణ, విశేషాలంకరణ, మహామంగళ హా రతి, సాయంత్రం 5 గంటలకు గంగపూజ ఉంటుందన్నారు. ముఖ్య ఘట్టమైన పంచమ జ్యోతుల ఊరేగింపు శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమవుతుందన్నారు. బుధవారం రాత్రి నెలపూజతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

మూడు గ్రామాల్లో జాతర

బెళుగుప్ప: మండలంలోని విరుపాపల్లి, గంగవరం, బూదవర్తిలోని గ్రామ దేవత ఆలయాల్లో జాతర పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే జాతర రెండు రోజుల పాటు కొనసాగనుంది. విరుపాపల్లిలో 9 సంవత్సరాల తరువాత గ్రామ దేవత మారెమ్మ జాతర, గంగవరంలో 20 సంవత్సరాల తరువాత గ్రామ దేవత మారెమ్మ జాతర, బూదివర్తి గ్రామంలో 20 సంవత్సరాల తరువాత గ్రామ దేవత దుర్గమ్మ జాతరను నిర్వహించారు. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, గంపూజలతో పాటు జలధి, కుంభం పూజలు చేపట్టారు. బుధవారం అఖండ దీప జ్యోతి పూజ, పాలిజల్లు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

నేడు మారెమ్మ దేవర

విడపనకల్లు: మండలంలోని గాజుల మల్లాపురంలో బుధవారం మారెమ్మ ఊరుదేవర మహోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు మంగళవారం తెలిపారు..తెల్లవారుజామున మేటి గంగపూజ, కుంభమేళాతో ఉత్సవం ప్రారంభిస్తామన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా

గుమ్మఘట్ట: ఓటరు జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని తహసీల్దార్ బ్రహ్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్, విద్యుత్ సౌకర్యాల పై ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. డీటీ రఘు, ఆర్ఐ చంద్ర పాల్గొన్నారు.

విధుల్లోకి చేరిన ఎంపీడీఓ

కూడేరు: మెడికల్ లీవ్ ముగియడంతో మంగళవారం ఎంపీడీఓ ముస్తఫాకమల్‌బాషా తిరిగి విధుల్లోకి చేరారు. అనారోగ్య సమస్యతో నెల రోజులు పాటు ఆయన మెడికల్ లీవ్‌పై వెళ్లగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కార్యాలయ సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డి విధులు నిర్వర్తించిన విషయం విదితమే. అనంతరం ఎంపీడీఓ సిబ్బందితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కులగణన సర్వే ఫిబ్రవరి 4 వరకూ పొడిగించారని, ఆలోపు వంద శాతం సర్వే పూర్తి అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు, సర్వే సిబ్బందికి ఆయన సూచించారు.